మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 20 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# మహిళల ఆర్థిక స్వావలంబనకు తొలి అడుగు వృత్తి శిక్షణలు

- కలెక్టర్ విజయేందిర బోయి
- శిక్షణ పొందిన మహిళలు సమాజానికి రోల్ మోడల్
- ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి









**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** వృత్తి నైపుణ్య స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాలు మహిళల ఆర్థిక స్వావలంబనకు తొలి అడుగు అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు లో భాగంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డి తన సొంత నిధులతో ఎంతో శ్రమ కోర్చి అందించిన వృత్తి నైపుణ్య శిక్షణను మొదటి బ్యాచ్ లో 224 మంది మహిళలు విజయవంతంగా పూర్తి చేసుకున్నారని తెలిపారు. బుధవారం మొదటి బ్యాచ్(2024-25) శిక్షణా పొందిన విద్యార్థులకు మహబూబ్ నగర్ ఫస్ట్ కేంద్రం లో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ శాసన సభ్యులు ఎప్పుడూ మహిళలు,యువత గురించి వారికి ఉపయోగపడే ఆలోచన లు చేస్తారన్నారు.విధ్య,పాఠశాలల్లో మౌలిక వసతుల గురించి విద్యా నిది కార్యక్రమానికి మంచి స్పందన వస్తోందన్నారు.నైపుణ్య శిక్షణ ద్వారా మహిళలు ఎవ్వరి పై ఆధారపడకుండా తమ కుటుంబ అభివృద్ధికి తోడ్పడుతారన్నారు. 3 కోర్స్ లు పూర్తి చేసిన మహిళలు మార్చి 3 న నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణత పొందుతారన్నారు.జిల్లా పరిశ్రమల శాఖ,ఎల్.డి.ఎం.యువజన శాఖల అధికారులు బ్యాంక్ ద్వారా ముద్ర, పీఎంఈజీపి కింద రుణ మంజూరుకు సహాయ సహకారం అందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాల లో సభ్యులు కాని మహిళలు పట్టణ, స్లమ్ సమాఖ్య లలో సభ్యులుగా చేరి ప్రభుత్వం ద్వారా అందించే వివిధ పథకాల ను వినియోగించుకోవాలని సూచించారు.మహబూబ్ నగర్ ఫస్ట్ ద్వారా రానున్న ఏడాది లోపు 1000 మంది శిక్షణ పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్.పి డి.జానకి మాట్లాడుతూ టాలెంట్ ను నైపుణ్యం గా మార్చడం కొంత మందికే సాధ్యం అన్నారు.శిక్షణ పొందిన మహిళలలో ఆత్మ విశ్వాసం పెరిగిందని,శిక్షణకు వచ్చిన సాధించాలన్న తపన తో ఉన్నారని, స్కిల్స్ నేర్చుకొని కొత్త ప్రయాణం తో ఖచ్చితమైన ప్లాన్ తో ముందుకు వెళ్లాలన్నారు. శిక్షణ పొందిన మహిళలు రోల్ మోడల్ : ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వృత్తి నైపుణ్య శిక్షణ పొందిన 224 మంది మహిళలు మహబూబ్ నగర్ రోల్ మోడల్స్ అని,శక్తికి ప్రతి రూపం అని కొనియాడారు. వృత్తి శిక్షణ ద్వారా ముందు కుటుంబానికి, ఆ తర్వాత సమాజానికి ఉపయోగపడుతుందనే ఒక మంచి ఆలోచన, సంకల్పంతో కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. మహిళల్లో దాగి ఉన్న ట్యాలెంట్ ను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామన్నారు. మయూరి అనే బ్రాండ్ ను మార్చి 8 న మహిళా దినోత్సవం సందర్భంగా విస్తరిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మహిళలు అభివృద్ధి చెందేందుకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి లక్ష్మీ ప్రసన్న, మహిళలు కలిసి కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీ డి జానకిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి. అనంతరం శిక్షణ పొందిన మహిళలకు మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పరిశ్రమల శాఖ జి.ఎం.ప్రతాప్ రెడ్డి, డి.పి.అర్. ఓ శ్రీనివాస్ , డిఎస్ఓ శ్రీనివాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ భాస్కర్ పాల్గొన్నారు.

## ఉదండాపూర్ లో సర్వే చేయిస్తాం..బోగస్ ఏరేస్తాం..

- బీఆర్ఎస్ నేతల తప్పులు బయటపెడతాం
- నిజమైన నిర్వాసితులకు న్యాయం చేస్తాం
- అవార్డు పాసైన 6 నెలల్లోపు పరిహారాలు ఇప్పిస్తాం
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే రూ.42 కోట్లు ఖాతాల్లో పడ్డాయి
- తాజాగా మరో రూ.71 కోట్లు కలెక్టర్ ఖాతాలోకి వచ్చాయి
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి



**జడ్చర్ల, మేజర్ న్యూస్:** ఉదండాపూర్ లో తప్పకుండా సర్వే జరుగుతుంది.. అందులో బోగస్ లబ్దిదారులను ఏరివేసి నిజమైన నిర్వాసితులందరికీ న్యాయం చేస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. ఇప్పటికే ఇతర ప్రాంతాల్లో సర్వే పూర్తి కాగా ఉదండాపూర్ లో సర్వే జరిగితే తమ దొంగతనం బయటపడుతుందని బీఆర్ఎస్ నాయకులే సర్వే జరగనివ్వకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. జడ్చర్లలో బుధవారం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులు అర్పించిన అనంతరం తనను కలిసిన కొందరు మీడియా ప్రతినిధులతో అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, ఉదండాపూర్ లో నివాసం ఉన్నట్లుగా గతంలో 1005 మంది నుంచి దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. అయితే వాస్తవానికి అందులో 570 మంది మాత్రమే ఉదండాపూర్ లో నివాసం ఉంటున్న నిర్వాసితులు కాగా మిగిలిన వారందరూ బీఆర్ఎస్ నేతలు చేర్చిన బోగస్ లబ్దిదారులని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అసలైన లబ్దిదారులతో పాటుగా బోగస్ లబ్దిదారులకు కూడా ప్రభుత్వం నుంచి ఇళ్లు పరిహారాలు ఇప్పించాలని బీఆర్ఎస్ నేతలు ప్రయత్నించారని ఆరోపించారు. అయితే తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి

మిగతా 2లో

## ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించాలి... జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికై, మంజూరు పత్రాలు అందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. బుధవారం శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లి, పెబ్బేరు మండల పరిధిలోని ఈర్లదిన్నె గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో వేర్వేరు సమావేశాలు నిర్వహించారు. నాగసాని పల్లిలో 156 మంది లబ్ధిదారులు గ్రామ సభ ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక కాగా, ఈర్లదిన్నె గ్రామంలో 72 మంది లబ్ధిదారులు గ్రామ సభ ద్వారా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణంపై పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికై, మంజూరు పత్రాలు అందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసే సమయంలో పంచాయతీ కార్యదర్శి ఫోటోలు తీసి యాప్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని, కాబట్టి స్థానిక పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించి వెంటనే నిర్మాణం ప్రారంభించుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణం ప్రారంభించిన తర్వాత దశలవారీగా నగదు లబ్ధిదారులకు అందుతుందని చెప్పారు. ఇల్లు నిర్మాణం ప్రారంభించిన తర్వాత అనుమతులు ఇతరత్రా వాటికోసం ఎవరైనా డబ్బులు కావాలని డిమాండ్ చేస్తే అధికారులకు తెలియజేయాలని, అలాంటి వారిని నమ్మి మోసపోవద్దని చెప్పారు. 400 నుంచి 500 చదరపు అడుగులలో లబ్ధిదారులు తమకు నచ్చిన రీతిలో ఇంటిని నిర్మించుకోవచ్చు అని చెప్పారు. అన్ని మండల కేంద్రాల్లో రూ. 5 లక్షలతో నమూనా ఇందిరమ్మ ఇంటిని నిర్మించడం జరుగుతుందని, లబ్ధిదారులు కూడా దానిని చూసి 5 లక్షల లోపు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవచ్చని చెప్పారు. ఇంటి నిర్మాణం ప్రారంభించుకునే వారికి వెంటనే అనుమతులు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు.

మిగతా 2లో

# కొన్నూరు లో బ్లడ్ ఫ్లూ కలకలం

- రైతు శివకేశవ రెడ్డి పౌల్ట్రీ ఫామ్ లో 4500 కోళ్లు మృత్యువాత
- మృతి చెందిన కోళ్లపై స్పందించని కంపెనీ యాజమాన్యం







**మదనాపురం మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా మదనపురం మండల పరిధిలో బ్లడ్ ఫ్లూ కలకలం రే పింది శివకేశవరెడ్డి అనే రైతు తన వ్యవసాయ పొలంలో కోళ్ల ఫారంలో దాదాపు 4వేల కోళ్లు మృతి చెందాయి వనపర్తి జిల్లా మదనపురం మండలం కొన్నూర్ గ్రామానికి చెందిన శివకేశవరెడ్డి రైతు కోళ్ల ఫారం లో సుమారు 4000 కోళ్లకు పైగా మృత్యువేత పడ్డాయి వ్యవసాయ పొలంలో షెడ్డు ఏర్పాటు చేసుకొని కోళ్లను పెంచుతున్నారు. మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు సుమారు నాలుగు వేలకు పైగా కోళ్లు మృత్యువాత పడ్డాయి మృతి చెందిన కోళ్లను జెసిబి తో గుంత తవ్వించి పూర్చి పెట్టారు. వీటిని మృతికి కారణాలను సదరు పంపిణీ ప్రతినిధి ప్రవీణ్ కుమార్ వెటర్నర్ డాక్టర్లతో మాట్లాడగా అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కలు కొట్టుకొని వాటి అంతటకవే చనిపోతున్నాయని తప్పకుండా ఇది బడ్లు వైరస్ అని రైతు చెబుతున్నాడు. అధికారులు నిర్లక్ష్యం గా సమాధానం చెప్పడంపై రైతు ఆగ్రహం వ్యక్తం చేశాడు ఈ విషయంపై మండల పశు వైద్యాధికారి విజయ్ కుమార్ ను సంప్రదించగా మృతి చెందిన కోళ్లను శాంపిల్స్ ల్యాబ్ కు పంపిస్తేనే నిర్ధారించే అవకాశం ఉందని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. రైతు శివకేశవరెడ్డి మాట్లాడుతూ... నాకు పౌల్ట్రీ ఫామ్ ఉంది అనంత జయంతి పౌల్ట్రీ నీ పేరు పెట్టుకున్నాను. సుమారుగా 26 రోజుల కిందట 5500 బడ్లు మూడు రోజుల కిందట బాగానే ఉన్నాయి ఫస్ట్ రోజు మూడు నాలుగు ఐదు కోళ్లు చనిపోయాయి నిన్నటి నుండి మాత్రం వందలు వేల కాడికి వచ్చేసింది. ఈరోజు కంప్లీట్ గా క్లోజ్ అయిపోయింది మొత్తానికి మొత్తం చనిపోయాయి కొన్ని మిగిలినాయి అది కూడా కంపెనీ వాళ్ళు చంపేస్తాము వాటిని కూడా అని అన్నారు.ఎందుకు సార్ ఇది చనిపోయిందంటే ఇప్పటివరకు చెప్పకుండా మాట దాటి వేస్తున్నారు. వీటిని ల్యాబ్ తీసుకెళ్లి టెస్ట్ చేసి చెప్పండి సార్ అంటే నేను అవుట్ ఆఫ్ స్టేషన్లో ఉన్న అని సమాధానం చెబుతున్నాడని రైతు శివకేశవరెడ్డి చెబుతున్నాడు. ఈ విషయం పైన కంపెనీ వాళ్ళపైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## శ్రీకృష్ణ దేవాలయ అభివృద్ధి పనులకు చేవెళ్ల ఏసిపి బంటు కిషన్ దంపతుల విరాళాలు.....

### ఆలయ ఆవరణలో కళ్యాణ మండపం షెడ్డు నిర్మాణానికి 11 లక్షలు విరాళాలు



**మేజర్ న్యూస్ ఫిబ్రవరి 19:** కొత్తకోట పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్మాణం చేసిన శ్రీకృష్ణ దేవాలయ అభివృద్ధి పనులకు చేవెళ్ల ఏసిపి బంటు కిషన్ దంపతులు విరాళాలు అందజేశారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ ప్రాణ ప్రతిష్ఠా మహోత్సవం ఘనగ జరిగింది. ఆలయ ఆవరణంలో నూతనంగా నిర్మిస్తున్న అభివృద్ధి పనులకు 11 లక్షల రూపాయలు విరాళాలు అందజేశారు. శ్రీకృష్ణ దేవాలయంలో ప్రాణ ప్రతిష్ఠ జరిగిన సందర్భంగా తనవంతు విరాళాలు అందించి దేవాలయ అభివృద్ధి లో భాగంగా కల్యాణ లక్ష్మి షెడ్డును ఏర్పాటుకు ఉదయం వేదపండితులు ప్రవీణయ్య నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ చేవెళ్ల అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ బంటు కిషన్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, అలాగే ఆయన కుటుంబసభ్యులపై శ్రీకృష్ణ పరమాత్ముని కృప ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

### ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండల పరిధిలోని చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు చత్రపతి శివాజీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ,వనపర్తి జిల్లా చెలిమి సంస్థ అధ్యక్షుడు ఆంగ్లోపాధ్యాయుడు సిద్ధిరవి ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గణేష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో మొగల్ రాజులను ఎదిరించి హైందవ సామ్రాజ్యాన్ని స్థాపించిన మహావీరుడు,పరమత సహనశీలి, శివ భక్తుడు రాజా భోంస్లే శివాజీ మహారాజ్ అని ప్రసంగించారు, ఈ కార్యక్రమంలో తెలుగు పండిత్ బి.గిరిరాజాచారి ఉపాధ్యాయులు వెంకటేశ్వర గుప్త సంజీవయ్య వరదాచారి , రుద్రమదేవి మహమ్మద్ షఫీ , పిడి శ్రీనివాసులు, గోపాల్ స్వరూప విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఇఓ అనూష వివాహ వేడుకలకు హాజరైన కాంగ్రెస్ నాయకులు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లి, జానంపేట మరియు వెంకటాపూర్ గ్రామాల అగ్రికల్చర్ క్లస్టర్ ఏ ఇ ఓ విధులు నిర్వహిస్తున్న అనూష వివాహ వేడుకలు పెబ్బేర్ పట్టణ పరిధిలోని వల్లపురెడ్డి ఫంక్షన్ హాల్లో అంగరంగ వైభావంగ జరిగింది. కాంగ్రెస్ నాయకులు నూతన దంపతుల వేడుకలకు హాజరై నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండయ్య యువ నాయకులు విజయ్ కుమార్, ప్రసన్నకుమార్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమూర్తి మరియు పెబ్బేరు మండల జర్నలిస్ట్ (రిపోర్టర్) శంకర్ నాయుడు తదితరులు పాల్గొనడం జరిగింది.

### తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నేతలకు పిలుపు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని కందెన్ పల్లి గ్రామానికి చెందిన ఉమ్మడి మహబూబ్ నగర్ పార్లమెంటు హడక్ కమిటీ సభ్యుడు రాములు యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం తెలంగాణ తెలుగుదేశం పార్టీ సమావేశం హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో జరిగింది అన్నారు.ఇట్టి సమావేశంలో గ్రామ వార్డు మండల కమిటీల గురించి చర్చించడం జరిగినది.ఇట్టి సమావేశంలో కార్యకర్తల నుండి పార్టీ బలోపేతం గురించి సూచనలు సలహాలు తీసుకోవడం జరిగింది.అదేవిధంగా సమావేశానికి దామరగిద్ద మండలం నుండి టిడిపి పార్లమెంట్ హడక్ కమిటీ మెంబర్ రాములు యాదవ్ మొగులప్ప నారాయణ వెంకటప్ప నారాయణ నర్సప్ప విరన్నగౌడ్ వెంకటప్ప రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉదండాపూర్ లో సర్వే చేయిస్తాం..బోగస్ ఏరేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

రావడంతో వారి పాచిక పారలేదన్నారు. ప్రస్తుతం వల్లూరు గ్రామంలోనూ, ఇతర తాండాల్లోనూ సర్వే పనులు పూర్తి కాగా ఉదండాపూర్ లో మాత్రం సర్వే జరగనివ్వకుండా అడ్డుకుంటున్నారని చెప్పారు. సర్వే చేస్తే ఎవరికి ఇళ్లు రావాలో, ఎవరికి స్ట్రక్చర్ పైసలు రావాలో వారికి వస్తాయన్నారు. ఉదండాపూర్ లో సర్వే జరిగితే తమ దొంగతనం బయటపడుతుందనే భయంతోనే బీఆర్ఎస్ నేతలు సర్వే జరగనివ్వకుండా అడ్డుకుంటున్నారని అనిరుధ్ రెడ్డి దుయ్యబట్టారు. అయితే ఉదండాపూర్ లో సర్వే జరిపి తీరుతామని, అక్కడున్న బోగస్ లబ్ధిదారులను ఏరివేసి నిజమైన నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేసారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన నిర్లక్ష్యం కారణంగానే ఉదండాపూర్ సమస్య పరిష్కారం కాకుండా మిగిలిపోయిందన్నారుతమ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద రూ.42 కోట్ల రుపాయలు తాండాలకు చెందిన నిర్వాసితుల ఖాతాల్లోకి జమ అయ్యాయని గుర్తు చేసారు. ఇది కాకుండా రెండు రోజుల క్రితమే దీనికి సంబంధించి మరో రూ.71 కోట్లు జిల్లా కలెక్టర్ ఖాతాలోకి వచ్చాయని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. దీంతో ఆ తాండాల వారందరికీ ప్లాట్ల కేటాయింపులు పూర్తి కావడంతో పాటుగా స్ట్రక్చర్ పైసలు కూడా వారి అక్కౌంట్లలోకి రావడం జరుగుతుందని వివరించారు. వల్లూరు, ఉదండాపూర్ గ్రామాలకు అవార్డు పాసైతే 6 నెలల లోపుగా వారికి రావాల్సిన నిధులన్నీ తాను తీసుకువస్తానని హామీ ఇచ్చారు. నిర్వాసితులకు పరిహారం పెంపు విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా ఈ సమస్య వెళ్లిందన్నారు. తాను అధికార పక్షానికి చెందిన శాసన సభ్యుడైనప్పటికీ ఎప్పుడు కూడా నిర్వాసితుల పక్షమే ఉంటానని అనిరుధ్ రెడ్డి మరోసారి స్పష్టం చేసారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు అశోక్ యాదవ్, నిత్యానందం, సర్ఫరాజ్, కాజా, రాజేందర్ గౌడ్ ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించాలి.

(మొదటి పేజీ తరువాయి)

ఇక ఇల్లు కట్టుకునేవారు ఇసుక కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ట్రాన్స్పోర్ట్ చార్జీలు భరించుకొని తహసిల్దార్ అనుమతితో ఉచితంగా ఇసుక పొందవచ్చు అని కలెక్టర్ లబ్ధిదారులకు చెప్పారు. కొత్తగా ఇళ్ల నిర్మాణం ప్రారంభించే వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా నగదు లబ్ది చేకూరుతుందని, ఇదివరకే నిర్మించిన ఇళ్లను మరమ్మతులు చేయడం వంటివి చేసే వారికి వర్తించదని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ రెండు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన పలువురు లబ్ధిదారుల ఇళ్లను సందర్శించారు. నాగసాని పల్లి గ్రామంలో గోవిందమ్మ ఇంటి స్థలాన్ని, ఈర్లదిన్నె గ్రామంలో వరలక్ష్మమ్మ ఇంటి స్థలాన్ని పరిశీలించారు. సమావేశంలో శ్రీరంగాపూర్ తహసిల్దార్ మురళి, పెబ్బేరు తహసిల్దార్ లక్ష్మి, పెబ్బేరు ఎంపీడీవో రవీంద్ర, శ్రీరంగాపూర్ ఎంపీడీవో, స్థానిక పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మార్చి 15వ తేదీ లోపు బేస్ మెంట్ పూర్తి చేయాలి

### - అదనపు కలెక్టర్ సంజిత్ గంగ్వార్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ ఇళ్లు ఎంపికైన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ లబ్ధిదారులకు సూచించారు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో బుధవారం సందర్శించి ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులతో మాట్లాడుతూ మార్చి 15వ తేదీ లోపు బేస్ మెంట్ పూర్తి చేయాలని పూర్తి చేసిన వారికి లక్ష రూపాయలు అందజేయున్నట్లు తెలిపారు నమూనా ఇంటిని ముగ్గు వేయించి అవగాహన కల్పించారు గ్రామంలో మొత్తం 1 72 మంది లబ్ధిదారులు ఉన్నట్లు తెలిపారు ఇంటి నిర్మాణం ప్రారంభించుకునే వారికి వెంటనే అనుమతులు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి కి ఆదేశించారు అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలను తనిఖీ చేశారు మండల పరిధిలోని బుద్ధారం గురుకుల పాఠశాలలో విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించారు అదనపు కలెక్టర్ వెంట తహసిల్దార్ తిలక్ రెడ్డి ఎంపీడీవో శంకర్ నాయక్ ఎంపీఓ రవీంద్రబాబు కస్తూరిబా పాఠశాల ఏవో దీప్తి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఆరోగ్యం తదితరులున్నారు.

## పోలిసే కాదు... సేవ తత్పరుడు సమాజ హితుడు...

### - కొత్తకోట శ్రీకృష్ణ ఆలయ అభివృద్ధికి రూ : 11 లక్షల విరాళం అందజేత..







**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కనిపించే మూడు సింహాలు నీతికి న్యాయానికి ధర్మానికి ప్రతిరూపాలు అయితే అనిపించని నాలుగో సింహమే సమాజ హితం.. సేవ తత్పరత అని నిరూపించాడు ఓ పోలీస్ ఆఫీసర్.. చేసేది పోలీస్ కొలువైన పేదలు అసహాయుల గుండెల్లో చెరగని ముద్ర వేశాడు ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులే మిన్న అన్న పదానికి నిలువెత్తు సాక్ష్యం చేవెళ్ల ఏసిపి బంటు కిషన్... పుట్టింది నల్గొండ జిల్లా అయినా ఆయన బంధం మాత్రం ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలతో పెనవేసుకున్నది ఉమ్మడి పాలమూరు జిల్లాలో దాదాపు అన్ని గ్రామాల్లో ఆయన అభిమానులు లేని గ్రామం అంటూ ఉండదు. ఆయన ఏ ప్రాంతంలో పనిచేసిన ఆయన ఆ ప్రాంత ప్రజల్లో కలిసి పోతాడు ఆపద అంటూ అర్ధరాత్రి తలుపు తడితే నేను ఉన్న అంటూ అభాగ్యులకు అండగా నిలవడం ఆయనకు తెలిసిన నైజం.. ముఖ్యంగా దేవరకద్ర వనపర్తి నియోజకవర్గం ఏసీపీ కిషన్ అంటే ప్రాణాలు ఇచ్చే యువతను ఆయన సంపాదించుకున్నారు. ఉమ్మడి జిల్లాలో ఎవరు ఏ సహాయం కోసం కోరిన వెంటనే స్పందించే ఆయన ఎలాంటి సహకారం కావాలన్న ముందు వరుసలో ఉంటాడు. పెళ్లి. చావు. ఉపాధి. కేసులు. సేవా. కోసం తన సహాయాన్ని కోరిన వారికి సహాయం చేయడం ఆయన నైజం.. ముఖ్యంగా యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా ఆయన ఇచ్చే మోటివేషన్ ఇంత అంత కాదు ఎందరో యువతను సన్మార్గంలో నడిపి వారికి ఉపాధి మార్గం చూపిన వ్యక్తి కిషన్ దేవరకద్ర నియోజకవర్గం లో వేలమంది ని ఆయన నేరుగా పేరు పెట్టి పిలుస్తాడు ఏ శుభకార్యం ఆపద అయిన ఆయన వచ్చి వాలిపోతాడు. రాజకీయాల వైపు రావాలని ఎంతోమంది యువకులు దాదాపు అన్ని రాజకీయ పార్టీల నేతలు ఏసిపి కిషన్ ను కోరినప్పటికీ 2023 ఎన్నికల్లో సున్నితంగా తిరస్కరించాడు. 2028 ఎన్నికల్లో రాజకీయ ఆరం గ్రేటం చేస్తారని ప్రచారం జోరుగా సాగుతుంది... వనపర్తి దేవరకద్ర నియోజకవర్గం లో ఎంతోమంది చావులకు. యువత ఉపాధి. పేదల పెళ్లిళ్లు ఆలయాల నిర్మాణాలు పండుగల కు తన వంతుగా సహాయం చేస్తూ వస్తున్నారు.. గత కొన్ని ఏళ్ల క్రితం దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట పట్టణానికి చెందిన యాదవులు ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే ఎక్కడ లేని విధంగా శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి గత కొన్ని సంవత్సరాల క్రితం శ్రీకారం చుట్టారు.. ఈ ఆలయ నిర్మాణానికి యాదవ కులస్తుల తో పాటు అన్ని సామాజిక వర్గాలకు చెందిన పెద్దలు ఆర్థిక సాయం చేశారు.. ఈ నెల13 14 15 వ తేదీల్లో శ్రీకృష్ణ ఆలయంలో ధ్వజస్తంభ కార్యక్రమాన్ని చేపట్టి చేసి యాదవుల ఆరాధ్య దైవం శ్రీకృష్ణ పరమాత్ముని ప్రతిష్టించారు.. కొత్తకోట యాదవ సంఘం నాయకులు కోరిన వెంటనే చేవెళ్ల ఏసిపి బంటు కిషన్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆలయం అభివృద్ధి కోసం 11 లక్షల రూపాయల 116 లను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.. ఈ డబ్బులతో ఆలయ సమీపంలోని ఖాళీ స్థలంలో కళ్యాణ మండపాన్ని నిర్మించేందుకు బుధవారం ప్రముఖ వాస్తు పురోహితులు ప్రవీణ్ యాదవ్ సంగం నాయకులు సత్యం యాదవ్ హనుమంతు యాదవ్ బాలకొండయ్య యాదవ్ చిన్న తిమ్మన యాదవ్ లతో కలిసి భూమి పూజ చేశారు ఏసిపి కిషన్ సార్ సహాయానికి యాదవ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు.

### పేటలో ఘనంగా ఛత్రపతి శివాజి జయంతి వేడుకలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఛత్రపతి శివాజి జయంతి సందర్భంగా బుధవారం రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని అయన ఆశయ సాధనకోసం కృషి చేయాలని జిల్లా కేంద్రంలో శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ రక్త దానం చేయడంవలన ఇతరుల ప్రాణాలను కాపాడిన వారు అవుతారని రక్త దానం చేసిన యువకులను అభినందించారు డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు పిలుపు నిచ్చారు బుధవారం వివేకానంద ఫార్క్ ముందర యువ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ 395జయంతి వేడుకల సందర్భంగా అయన విగ్రహనికి పూల మాలలు వేసి నివాళ్ళులు అర్పించి రక్త దాన శిభిరం నిర్వహించారు 50మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ డైరెక్టర్ గణేష్ వెంకటేష్ చారి మణి వర్ధన్ హరికృష్ణ బాస్కర్ డాక్టర్ భ రత్ ద్వాజ్ విజయ్ శివ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మరాఠా యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని లోకిరేవు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ హరలింగం హాజరై శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏఎంసి చైర్మన్ హరలింగం మాట్లాడుతూ,ముందుగా అందరికీ చత్రపతి శివాజీ మహారాజ్395వ,జయంతి శుభాకాంక్షలు తెలిపారు,నేటి యువతరానికి శివాజీ మహారాజ్ ఒక దిక్సూచని,శివాజీ నుంచి మనం నేర్చుకోవలసినవి ధైర్యం,వివేకం,దృఢమైన సంకల్ప శక్తి,దూరదృష్టి, సాహసోపేతమైన పనివిధానం, చాకచక్యమైన,దృఢమైన నాయకత్వ లక్షణాలను,నేర్చుకోవాలని అన్నారు. శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో,మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొల్లి నరసింహులు రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివకుమార్,కాంగ్రెస్ పార్టీ యువత మండల అధ్యక్షులు నీలకంఠం,మాజీ సర్పంచ్ కృష్ణయ్య, యాదయ్య, సురేందర్ గౌడ్, బాలరాజ్ ,శ్రీను, వినోద్, సంతోష్ నాయక్, పోమాల నరేష్, ఎరుకల రాము,మంగేష్ నాయక్ యువకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాకర్ల పహాడ్ లో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలన అధికారిగా,ఎంఈఓ నాగ్యా నాయక్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మైనుద్దీన్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వీరాంజనేయులు,గ్రామ పెద్దలు బక్క బాలయ్య,పంచాయతీ కార్యదర్శి శ్రీలత,ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, నాయకులు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలంలోని కడుకుంట్ల గ్రామంలో నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగినది .దాదాపు 40 మంది యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి నవభారత్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్ల సురేష్ తెలుగు విష్ణు జీ తిరుపతయ్య గౌడ్ బుచ్చిరెడ్డి పి ఈ టి నిరంజన్ గౌడ్ శివ నవీన్ సాగర్ రమేష్ పాఠశాల విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 395 ఛత్రపతి జయంతి వేడుకలు



కృష్ణ మేజర్ న్యూస్ : ఛత్రపతి శివాజీ 395 వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ముడుమాల్ లో ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, యువకులు ,నాయకులు, శివ స్వాములు శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని ,దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిక్కించబడిన గొప్ప పేరని, యుద్ధంలో గెలుపు తప్ప ఓటమి ఎరుగని పోరాటయోధుడని సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు, ప్రజా ప్రతినిధులు, యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం

**కోస్గి మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఉరడమ్మ గుడి వరకు రోడ్డు పనులు నిలుపుదల వల్ల రహదారి పై దుమ్ము ధూళి వలన వ్యాపారులు దుకాణాలలో కూర్చోవడానికి ఇబ్బంది పడుతున్నామని కోస్గి పట్టణ వర్తక సంఘం ఆధ్వర్యంలో కోస్గి మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందించారు. 21వ తేది శక్రవారం పోలేపల్లి ఎల్లమ్మ జాతర కు వాహనాల రాకపోకలు పెరుగుతాయని దాని వలన దుమ్ము ధూళి రాకుండా రొడ్డుపై నీళ్ల ట్యాంకర్ ద్వారా నీళ్లు వేయాలని మున్సిపల్ కమిషనర్ కు వర్తక సంఘం తరపున వినతి పత్రం సమర్పించారు. మున్సిపల్ కమిషనర్ నాగరాజు స్పందిస్తూ ట్యాంకర్ ద్వారా రోడ్డు పై నీళ్లను చల్లిస్తానని అన్నారు. ఈసందర్బంగా వర్తక సంఘం అధ్యక్షులు చల్లా వెంకటేశం, మరియు వ్యాపారస్తులు గందే చెన్నారెడ్డి,మొయినుద్దీన్, యం సిద్దయ్య, రహీం ,మోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ చేతిలో కత్తిని చూడు ఎబివిపి సత్తా చూడు

### - ఎబివిపి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు
### - ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మౌని బంగారు బాబు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శివాజీ చేతిలో కత్తిని చూడు ఎబివిపి సత్తా చూడు అని ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మౌని బంగారు బాబు అన్నారు. బుధవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాధన డిగ్రీ కళాశాలలో చత్రపతి శివాజీ 395 జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాధిక అధ్యక్షత వహించగా ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మౌని బంగారు బాబు, తెలుగు లెక్చరర్ సుధాకర్ ముఖ్య అతిథితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భరతమాత మొఘలుల గుప్పిట్లో చిక్కుకుని విలవిల్లాడుతున్న సమయంలో ఓ శక్తి ఈ గడ్డపై పురుడు పోసుకుందని అన్నారు. ఖడ్గం చేత పూని ప్రళయ కాల రుద్రరూపాన్ని ధరించిందని తెలిపారు .మొఘల్ సామ్రాజ్యపు పునాదుల్ని బద్దలుగొట్టిందని అన్నారు. దుర్గమమైన మార్గంలో ఒక్కో దుర్గాన్ని జయిస్తూ హైందవ సామ్రాజ్యాన్ని స్థాపించింది. కొన ఊపిరితో ఉన్న హైందవానికి కొత్త ఊపిరిలూది జవసత్వాలిచ్చిన ఆ శక్తి పేరు ఛత్రపతి శివాజీ అని, ఆ హిందూ హృదయ సామ్రాట్ జయంతి నేడు అని అన్నారు.ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 19న, భారతదేశం చరిత్రలో అత్యంత గౌరవనీయమైన యోధుడు-రాజులలో ఒకరి జన్మదినాన్ని పురస్కరించుకుని ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని సగర్వంగా జరుపుకుంటుందని అన్నారు. శివాజీ మహారాజ్ కేవలం ఒక పాలకుడి కంటే ఎక్కువ అని, ఆయన ధైర్యం, జ్ఞానం మరియు స్వరాజ్ (స్వరాజ్యం) కోసం అలుపెరుగని స్ఫూర్తికి చిహ్నం అని కొనియాడారు. తన ప్రజలను మరియు తన భూమిని రక్షించుకోవాలనే ఆయన దృఢ సంకల్పం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని అన్ఈనారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్ రాములు, నగర సోషల్ మీడియా ఇంచార్జ్ ప్రసాద్ కుమార్, సంయుక్త కార్యదర్శి మల్లేష్ యాదవ్, శారద శివ, ఖేల్ కన్వీనర్ రమేష్, ఎం.శివ, రమేష్ ,మహేష్, రామాంజనేయులు మరియు విద్యార్థి పరిషత్ కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజనులను ఇబ్బంది పెట్టీ కాంగ్రెస్ ప్రభుత్వం భూములు లాక్కోవడం సరైంది కాదు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి గిరిజనులను అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేయడం తగదు అని సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర యువసేన అధ్యక్షుడు నానావత్ రాజు నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఏ ప్రాజెక్టు వచ్చినా రోడ్లు వచ్చిన డెవలప్మెంట్ పనులు వచ్చిన కేవలం గిరిజనులు మాత్రమే భూములు కోల్పోతున్నారు ఈ విషయమై వాళ్లు పోరాడితే జైల్ పేరుతో భయభ్రాంతులకు గురి చేసి భూములు లాక్కుంటా ఉన్నారు అంతేకాదు జీవో నెంబర్ 69 కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకం లో భాగంగా జయమ్మ రిజర్వాయర్ పంప్ హౌస్ పవర్ స్టేషన్ ల కోసం దాదాపు రైతు భూములు 100 ఎకరాలు కావాలని చెప్పేసి ఎలాంటి నోటీసులు రైతులకు ఇవ్వకుండా రైతుల అభిప్రాయ సేకరణ తీసుకోకుండా సర్వేకి కోసం పొలాల్లో దూరి రైతులను భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా భూములను లాక్కోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది దీనివల్ల గిరిజన రైతులు చాలా ఇబ్బందులు పడుతున్న రానీ స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి , కుంభం శివకుమార్ రెడ్డి అక్కడున్న రైతులను దగ్గరికి వెళ్లి కలెక్టర్లు, ఎమ్మార్వోలు, సర్వే అధికారులు కలిసి రైతుల ప్రజాభిప్రాయ సేకరణ తీసుకోవాలనీ ఆయన డిమాండు చేశారు ప్రజలను ఒప్పించి ప్రాజెక్టు పనులు మొదలుపెట్టాలి అన్నారు లేదంటే రానున్న రోజులలో దామరగిద్ద మండలంలో రైతులకు ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తే తిరుగుబాటు తప్పదన్నారు. రిలే నిరాహార దీక్షలు చేసి అయిన సరే మా భూములు కాపాడుకుంటామని హెచ్చరించారు

## కేంద్ర బడ్జెట్ను నిరసిస్తూ భూత్పూర్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఇటీవల కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ బుధవారం భూత్పూర్ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఉపాధ్యక్షులు వి కురుమూర్తి మాట్లాడుతూ కార్పొరేటు శక్తులకు అనుకూలంగా కార్మికులకు కర్షకులకు ప్రజలకు వ్యతిరేకంగా ఉందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి అన్నారు. సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు భూత్పూర్ మండలం తహసిల్దార్ కార్యాలయం ముందు కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వీ. కురుమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని, కార్మికులకు తీవ్ర నష్టం చేసిందన్నారు. కేంద్ర బడ్జెట్ ను సవరించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మొద్దని, రైతులకు ఇస్తున్న సబ్సిడీలో కోత విధించొద్దని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని,స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికుల సంక్షేమ అంశాలను బడ్జెట్లో ప్రస్తావించాలని 10 లక్షల బీమా, ఈఎస్ఐ, పీఎఫ్ తదితర సౌకర్యాలను కల్పించాలని,వంట గ్యాస్ పై ఇస్తున్న సబ్సిడీని కొనసాగించాలని,పెట్రోల్ డీజిల్ ధరలు, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలను చెల్లించాలని,సబ్బులు నూనెలు బ్లౌజులు డ్రెస్సులు ఐడి కార్డులు తక్షణమే ఇవ్వాలని ప్రమాద బీమా పాలసీ డబ్బులు ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రం సీనియర్ అసిస్టెంట్ రెహమాన్ కు అందజేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు మైబు,జి నారాయణ, కార్మికులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మార్గ్ నందు విగ్రహ భూమి పూజ



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని చత్రపతి శివాజీ మార్గ్ వివేకానంద చౌరస్తా లో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ సహాయ కార్యదర్శి భీమ్ రెడ్డి, ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ... చిన్నతనం ఆరేండ్ల వయసులో గోమాతను కసాయిలు తీసుకొని వెళ్తుంటే అరచేత కత్తి పట్టి కసాయి చెయి నరికిన హిందుత్వ వాది తల్లి జీజాబై సమర్థ రామదాసు ఆధ్వర్యంలో స్త్రీల రక్షణకై హిందూ ధర్మ పరిరక్షణకై ఉద్భవించిన మహానుభావుడు చత్రపతి శివాజీ అని అన్నారు. అనంతరం పుర వీదూల గుండా బైక్ ర్యాలీ నిర్వహించరు. తదనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు. పాలు. బ్రెడ్డు. పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా సహా కార్యదర్శి భీమ్ రెడ్డి. ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్. బజరంగ్ దళ్ పాలమూరు జిల్లా సప్తయిక్ మిలన్ సంయోజక్ భీమేష్. ప్రఖండ సంయోజక్ రాహుల్. పట్టణ ప్రముక్ మూర్తి. సాహ ప్రముక్ రామాంజనేయులు. గోరక్ష ప్రముక్ నాగరాజు. అక్షయ్. నవీన్. శివ. రాము. పీకే నరసింహ . పూల శ్రీను. అనంపల్లి రమేష్. వంశీ. వినయ్. చరణ్. రామకృష్ణ. అరుణ్. నరేష్. లచ్చి. నరసింహ. రాము. హరీష్. శ్రీను. అంజి. మణికంఠ. పవన్. బజరంగ్ దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు ఎస్సీ ఫెడరేషన్ మండల కన్వీనర్ జె.పర్వతాలు ఆధ్వర్యంలో శ్రీ శ్రీ బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. బహు జనుల సమికృత యోధుడు యుద్ద వీరుడు స్త్రీలను గౌరవించే గుణాశైలి యుద్ధలకి సైతం చుచు పోయించే యుద్ధ పోరాట యోధుడు బహుజన రాజమే తన లక్ష్యంగా సాగిన యుద్ద వీరుడు శ్రీ చక్రవర్తి శివాజీ మహారాజ్ కి పూలమాలలు సమర్పించి ఆయన చిత్రపటానికి పూలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ నాయకులు శ్రీహరి రాజు, బిఆర్ఎస్ నాయకులు ఆర్ వెంకటస్వామి,బీసీ ఫెడరేషన్ పెబ్బేరు మండల కన్వీనర్ శివకుమార్ నాయుడు, ముదిరాజ్ నాయకులు బుచ్చన్న, కుమ్మరి తిరుపతయ్య లు శివాజీ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసి పూలమాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్ల సవరయ్య, ఎల్ఐసి నత్తి రాజు,షేర్ పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈశ్వరయ్య, చిన్న బీసన్న, చిన్న అయ్యన్న,మరియు ఎస్సీ ఫెడరేషన్ మండల కన్వీనర్ జే .పర్వతాలు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఆశన్న, పట్టణ కన్వీనర్ కే చంద్రయ్య,ప్రధాన కార్యదర్శి జే లక్ష్మణ్,, కోశాధికారి జె రాముడు, పట్టణ యూత్ కన్వీనర్ గోల్డెన్ బాయ్ వంశీ కుమార్, ప్రచార కార్యదర్శి నాగరాజు, సహాయ కార్యదర్శి జె సురేష్ కుమార్, జమ్మన్నగారి శ్రీకాంత్, కే రవికుమార్ మరియు బిసి లు అధిక సంఖ్యలో పాల్గొని శివాజీ మహారాజ్ జయంతిని విజయవంతం చేయడం జరిగింది.

సూర్య
www.suryaa.com
గురువారం
20 ఫిబ్రవరి 2025

## ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆలంపల్లి గ్రామంలో జై శ్రీరామ్ యూత్ అధ్వర్యంలో బుధవారం 395వ శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ మొగలుల సామ్రాజ్యాన్ని ఎదిరించి భారతదేశానా మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి హిందూ రాజస్థాపన కోసం పోరాడిన యోధుడు శివాజీ అని సేవలను కొనియాడారు. యువత ఆయన ఆదర్శంగా తీసుకొని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. అంతకుముందు గ్రామంలోని పూర వీధుల గుండా భారీ ర్యాలీ తో కున్సి, హిందూపూర్ మీదుగా కృష్ణ వరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై శ్రీరామ్ యూత్ సభ్యులు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఛత్రపతి శివాజి మహరాజ్ నూతన విగ్రహ ఆవిష్కరణ



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చాకల్ వాని పల్లి గ్రామంలో హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజి 395వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విగ్రహ దాత సురేఖ వీరా రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు.హిందూ ధర్మాన్ని కాపాడాలని హిందువుగా పుట్టినందుకు గర్వించాలని,హిందూ ధర్మ రక్షకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సురేఖ వీరారెడ్డి మరియు మాజీ ఉప సర్పంచ్ గజ్జి వెంకటప్ప యాదవ్ మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనాలను అందించాలి

**- అమరచింతలో ఎస్సీ బాలుర హాస్టల్ ను తనిఖీ నిర్వహించిన డిపిఓ సురేష్**



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్ ను బుధవారం డిపిఓ సురేష్ తనిఖీ నిర్వహించారు. ఆరోజు ఉదయం 8 గంటలకే బాలుర వసతి గృహానికి చేరుకొని విద్యార్థులు భోజనం చేస్తున్న టిఫిన్లను పరిశీలించారు. అదేవిధంగా హాస్టల్ లో నిత్యవసర వస్తువులను, వంటగదిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనాలను అందించాలని హాస్టల్ వార్డెన్ చంద్రన్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ నరసింహయ్య తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి

**కులాంతర వివాహము చేసుకున్న జంటకు ప్రోత్సాహక బహుమతి అందజేత**



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా లోకుర్తి గ్రామానికి చెందిన అనిల్ మమత కులాంతర వివాహం చేసుకుని పోత్సాహుమతి కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు అతడు ప్రోత్సహక బహుమతి మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా వారికి రు.2.50 రెండు లక్షలయాబై వేల రుపాయల ప్రోత్సాహక ప్రోత్సాహక బహుమతిమంజూరి కాగా అట్టి చెక్కును అబ్దిదారులకు నారాయణ పేట శాసన సభ్యురాలు డా.పర్ణిక రెడ్డి గారి చేతుల మీదుగా అందజేయడంజరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఉమాపతి తెలిపారు పెట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ శివారెడ్డి పాటుగా జిల్లా కార్యాలయ సిబ్బంది పూజారి నర్సింహులు వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఇంటర్నల్ మార్కుల పరిశీలన



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల పాఠశాలల్లో టెన్త్ చదువుతున్న విద్యార్థులకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు కేటాయించిన ఇంటర్నల్ మార్కుల పరిశీలన బుధవారం రోజు జిల్లా కేంద్రంలోని పాఠశాలలో తనిఖీ చేస్తున్న ఎంఈఓ బాలాజీ ఆధ్వర్యం లో ముగిసింది. మూడు రోజులపాటు జిహెచ్ఎంల లో లాంగ్వేజ్, నాన్ లాంగ్వేజ్ టీచర్ల కమిటీ తనిఖీలు నిర్వహించింది. సబ్జెక్టుల వారిగా 20 మార్కులకు విద్యార్థులకు నిర్వహించిన ఫార్మేటివ్ పరీక్షలు, ప్రాజెక్ట్ పని, ఫెయిర్ నోట్స్ తదితర కృత్యాలకు వేసిన మార్కులను సరిచూశారు. అనంతరం పరీక్షలకు సంబంధించిన సూచనలు తెలియచేసారు.

## సీఎం పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో ఈనెల 21వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజ్ వద్ద వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు చేస్తున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సింగారం శివారులో ఉన్న ఎలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించి చుట్టూ బరికేట్స్ ఏర్పాటు చేయాలని మరియు అప్పక్ పల్లి గ్రామ శివారులో పబ్లిక్ మీటింగ్ సంబంధించిన స్థలాలను పరిశీలించి పబ్లిక్ మీటింగ్ వద్ద భద్రతా ఏర్పాట్లను, పార్కింగ్ స్థలాలను పరిశీలించి పబ్లిక్ మీటింగ్ వచ్చే ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని పోలీసు అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. సింగారం శివారులో నూతన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి పోలీసు అధికారులకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని భద్రత పరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్ లింగయ్య, సిఐ శివ శంకర్, ఎస్ఐ లు రాముడు, వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి ...

**- ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ...**



**మక్తల్ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈనెల 21 న శుక్రవారం రోజు సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు మఖ్తల్ నియోజకవర్గం లోని 7 మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కోరారు. శుక్రవారం మధ్యాహ్నం 1గంటలకు సీఎం రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా కేంద్రానికి చేరుకుంటారని, మెడికల్ కాలేజీ ఆవరణలో నూతనంగా చేపట్టిన 100 పడకల మెడికల్ కాలేజీ, ఎంసీహెచ్ విభాగం తల్లీబిడ్డల కేంద్రం తోపాటు నర్సింగ్ కళాశాల, ఇతర అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని తెలిపారు. మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పూర్తిగా మహిళల ఆధ్వర్యంలో నడపనున్న పెట్రోల్ బంక్ ను ప్రారంభించడం, జిల్లా మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. అనంతరం జరిగే పబ్లిక్ మీటింగ్ లో సీఎం రేవంత్ రెడ్డి ఇన్ చార్జి మంత్రి దామోదర ఉమ్మడి మహబూబ్ నగర్ శాసనసభ్యులు అందరూ పాల్గొంటారని, పెద్ద ఎత్తున మఖ్తల్ నియోజకవర్గం నుంచి సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు.

## ఛత్రపతి శివాజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

**- ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కణ కార్యక్రమంలో పాల్గొన్న భీష్మ ఫౌండేషన్ చైర్మన్:డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి**



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని కానుకుర్తి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతిని పురస్కరించుకుని ,హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజి మహారాజ్ చూపిన మార్గంలో యువత పయనించి అందరికీ ఆదర్శంగా నిలవాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.కానుకుర్తి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి రాజ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ నడుం బిగించాలని సూచించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కణ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డికి నిర్వాహకులు ఖడ్గం అందజేశారు. అంతకముందు ఆయనను నిర్వాహకులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, మన్నె గోపాల్, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రుద్రారెడ్డి, నర్సింహులు, శివరాజ్, చామకూర నగేష్, ఎం.సంతోష్, వెంకటరావు, నర్సింహులు, కృష్ణ, నగరి నాగురావు, మేంగ్జి నందుకుమార్, బసుదే అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే కార్డన్ సెర్చ్

**- లింగాల మండల కేంద్రంలో భారీ పోలీసులచే ఇంటింటి తనిఖీలు**

**- 35 ద్విచక్రవాహనాలు,2జీవులు,1ట్రాక్టర్ సీజ్**





**లింగాల, మేజర్ న్యూస్ :** నేరాల నియంత్రణ కోసమే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ అన్నారు.బుధవారం లింగాలలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఉదయం ఐదు గంటలకు 70 మంది పోలీసులు ఇంటింటికి వెళ్లి వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ రామేశ్వరరావు మాట్లాడుతూ సరియైన ధృవీకరణ పత్రాలు లేకపోయినా తక్కువ ధరకు వాహనాలను కొనుగోలు చేసి ప్రమాదాలు సంభవించినప్పుడు ఇన్సూరెన్స్ లేక అనేక కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గ్రామాల్లో యువత గంజాయి, మద్యం,గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు అతి వేగంగా,అజాగ్రత్తగా నడపవద్దని కోరారు. వీటితో కలిగే ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్లపై వాహనాల నడిపేవారు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని ,వాహనాలు నడిపే వారు అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. తమపై వేధింపులను మహిళలు నిర్భయంగా పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. యువత చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. డిఎస్పి శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలకై ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు. నేరాలను నిరోధించడంలో పోలీసులకు సహకరించాలన్నారు. సైబర్ క్రైమ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కువ మొత్తంలో డబ్బులు వస్తాయని ఆశ చూపి యాప్ లో చేర్చుకుని ప్లేట్ నిర్ణయించి డబ్బులు కాజేస్తున్నారని అన్నారు. ఫోన్ లకువచ్చే ఓటిపి చెప్పడంతో వేల రూపాయలు పోగొట్టుకుంటున్నారని అన్నారు. వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచుకోవాలని ఎవరైనా ఓటీపీ చెప్పమని కానీ వ్యక్తిగత వివరాలు చెప్పమని అడుగుతూ కాల్స్ వస్తే వెంటనే 100.1930 కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ ఉంటానని పిర్యాదుదారులకు తగు సూచనలు చేస్తూ ఫిర్యాదు స్వీకరించి ఆన్లైన్ నమోదు చేస్తారని ఫోన్ నెంబర్ కు మెసేజ్ కూడా వస్తుందని అలా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే అట్టి సమస్య పరిష్కారం సులువుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్డన్ సర్చ్ లో అచ్చంపేట డిఎస్పి శ్రీనివాసులు, సిఐ రవీందర్, లింగాల,బల్మూర్, అచ్చంపేట ఎస్సైలు నాగరాజు, రమాదేవి, రమేష్. ఇందిరా ఈగలపెంట ఎస్సై వీరమల్లు, శివకుమార్, సైదులు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు డిజిటల్ బుక్స్ పంపిణీ చేసిన మాజీ ఎంపిటిసి శరత్ రెడ్డి, ఉపాధ్యాయులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి తన సొంత ఖర్చులు 20 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి దేవరకద్ర నియోజకవర్గంలోని %గ్రామా% స్కూళ్లలో మోడల్ డిజిటల్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా మదనపురం మండలంలోని కొన్నూర్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శరత్ రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయ బృందం కొన్నూరు కాంగ్రెస్ నాయకులు భాస్కరాచారి, రఘునాథ్ రెడ్డి, సతీష్ రెడ్డి, జగన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడితో శ్రీశైలం పాదయాత్ర గా బయలుదేరిన కొల్లూరు శివ స్వాములు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో శివ స్వాములు భక్తిశ్రద్ధలతో మండల దీక్ష చేపట్టి నిత్య పూజలతో భజనలతో స్వామివారిని స్మరిస్తూ దీక్ష పూర్తి చేసుకొని నిష్టతతో ఇరుముడి కార్యక్రమం చేపట్టి గ్రామ ప్రజలందరూ బంధువుల మధ్యలో శివనామ స్మరణం తో ఇరుముడి కట్టుకొని పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, బంధువులు శివ స్వాములను సాగనంపారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు.



**అమరచింత, మేజర్ న్యూస్:** చత్రపతి శివాజీ యొక్క జయంతిని పురస్కరించుకుని బుధవారం అమరచింత మండల కేంద్రంలోని శివాజీ నగరంలో చిత్రించిన చత్రపతి శివాజీ చిత్రపటానికి అభిమానులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చత్రపతి శివాజీ అభిమానులు బైక్ ర్యాలీ నిర్వహిస్తూ పట్టణంలోని వాడవాడాల్లో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో చాకలి రవి, సందీప్, రాఘవేంద్ర, రాజేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ 395వ జయంతి



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మహమ్మదాబాద్ మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో యువకులు ఆధ్వర్యంలో మరాఠయోధుడు చత్రపతి శివాజీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ దేవాలయం నుండి చత్రపతి శివాజీ శోభాయాత్ర యాత్ర పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డీజే పాటలతో శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముకుందం. ఆనంద్. యాదయ్య. చెన్నయ్య. రాములు. భీమయ్య. లాలు . నాయక్. అరుణ్. శ్రీను. యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దిక్కుమొక్కు లేని స్థితిలో ఆర్ఎంపీలు.

**రాజాపూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ టీఎంసి దాడులకు అన్యాయం అవుతున్న ఆర్ఎంపీలు,పిఎంపీల సేవలు లేక అల్లాడుతున్న గ్రామీణ ప్రజలు,దిక్కుముక్కు లేని స్థితిలో ఆర్ఎంపీలు,పిఎంపిల ను నకిలీలుగా గుర్తించాలని,(టిఎంసి)ల వాళ్లు తెలంగాణ మెడికల్ కౌన్సిలింగ్ ఉమ్మడి పాలమూరు జిల్లాలోవిశ్వ ప్రయత్నులు చేస్తున్నరు.పరారీలో ఉన్న ఆర్ఏంపిలు.సూర్య ప్రతినిధికి ఓ ఆర్ఏంపీ ఆవేదన వ్యక్తం చేశాడు.

## కోళ్ళగుట్ట తండాను సందర్శించిన ఎంపీడీఓ



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోళ్ళగుట్ట తండా గ్రామంను ఎంపీడీఓ జయరాం నాయక్ సందర్శించి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారి జాబితాను,ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని,గ్రామ నర్సరీని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు భాస్కర్ నాయక్,తులసి రామ్ నాయక్, సామ్య నాయక్, ప్రకాష్, లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, కరోబార్ రాజు లబ్ధిదారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### 1104 యూనియన్ నూతన సబ్ డివిజన్ బాడిని ఏకగ్రీవంగా ఎన్నిక



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణం లో విద్యుత్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ సబ్ డివిజన్ నూతన బాడి ని బుధవారం మధ్యాహ్నం స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో విద్యుత్ కార్మికులు సర్కిల్, డివిజన్ కార్యవర్గం నేతృత్వంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ అధ్యక్షుడు పోలెమోని గోవింద్ రాజు, సెక్రటరీ మొగులప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ నూనె రఘు, అడిషనల్ సెక్రటరీ జీ రవీంద్ర చారీ, డివిజన్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయాక్, అడిషనల్ సెక్రటరీ మధుసుధన్ గౌడ్, సర్కిల్ అర్గనైజింగ్ సెక్రటరీ జె.వెంకటేష్, ఫోర్ మెన్ మల్లికార్జున్ విద్యుత్ శాఖ కార్మికులు తదితరులు పాల్గొన్నారు. సబ్ డివిజన్ నూతన బాడి నారాయణపేట సబ్ డివిజన్ అధ్యక్షుడు భీమప్ప, సెక్రటరీ ఉంద్యాల శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, అడిషనల్ సెక్రటరీ ఎన్.రమేష్, సబ్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీహరి లతోపాటు సెక్షన్ లీడర్స్ మరికల్ సెక్షన్ లీడర్ భాస్కర్ , ధన్వాడ సెక్షన్ లీడర్ అచ్యూతారెడ్డి, నారాయణపేట రూరల్ సెక్షన్ లీడర్ సందీప్, నారాయణపేట సెక్షన్ లీడర్ జంగిటి నారాయణ, దామరగిద్ద సెక్షన్ లీడర్ జీ.హన్మంతు ఉన్నారు.

## కల్తీ కలుపు నివారణ మందులతో ఎండిపోయిన వరిపైరు





**రేవల్లి మెజార్ న్యూస్ :** కల్తీ కలుపు మందు పిచికారీ తో వరి చేను ఎండిపోయిన సంఘటన మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన షర్పుద్దీన్ అనే రైతు కి జరిగింది. రైతు షర్పాదిన్ చెప్పిన వివరాల మేరకు తనకు ఉన్న రెండు ఎకరాలు భూమిలో సుమారు 50 వేల రూపాయలు వరకు అప్పు చేసి వరి పంట వేయడం జరిగింది. వరి పంట పొలంలో కల్పు మొక్కలు పెరగడంతో పక్క జిల్లా కేంద్రం నాగర్ కర్నూల్ లొ ప్రభుత్వ హాస్పిటల్ సమీపంలో పేరు గల పర్టిలైజర్ షాప్ వద్ద 3వేల ఐదువందలు రూపాయలు తో కలుపు నివారణకు మందు కొనుగోలు చేసి, ఆ మందు ను తన వరిపైరు పిచికారి చేసినట్టు తెలిపారు. ఆ కలుపు నివారణ మందు కలుపు గడ్డిపై పనిచేయక అది వరి పంటపై ప్రభావం చూపడంతో రెండెకరాలు తరిపోలం ఎండిపోయింది. కానీ కలుపు మొక్కలు చావలేదు. దీంతో రైతు పర్టిలేజార్ షాప్ వారు ఇచ్చినా నాసిరకం మందులతోనే ఈ విధంగా జరిగిందని అన్నారు. ఈ విషయం సంబంధిత షాప్ వారిని సంప్రదించగా ఆ ఎరువుల వ్యాపారి నాకు సంబంధం లేదని బుకాయించే ప్రయత్నం చేశాడన్నారు కష్టపడి అప్పుచేసి పండించిన వరి చేను ఎండిపోవడం తో షర్పాద్దీన్ ఆవేదన వ్యక్తం చేసాడు. అతనకి జరిగిన నష్టానికి ప్రభుత్వ అధికారుల స్పందించి న్యాయం చేయాలని రైతులు, గ్రామస్తులు కోరారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు: పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం గండీడ్ మండలంలో రంగారెడ్డిపల్లి,జక్ల పల్లి,రుసుంపల్లి గ్రామాలలో సిసి రోడ్ల పనులను,చిన్న వార్వాల్ గ్రామంలో సిసి రోడ్డు, నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.పెద్దవార్వాల్ గ్రామంలో సిసి రోడ్డు పనులను,నూతన పశు వైద్యశాల భవనాన్ని ప్రారంభించారు మరియు శివాజీ విగ్రహాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమానికి కృషి చేస్తుందని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు రుణమాఫీ తో పాటు,రైతు భరోసా,ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అన్నారు. గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ప్రతి వీధిలో సిసి రోడ్లను నిర్మిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగలక్ష్మి,ఎంపీడీవో దేవన్న, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పీసీసీ సభ్యులు నరసింహారావు,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత,పుల్లారెడ్డి,ఆశి రెడ్డి,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆశన్న,ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ కొట్యనాయక్, నాయకులు బాలవర్ధన్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, బాలయ్య,రవీందర్ రెడ్డి, గుండాల చెన్నయ్య,టిక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కోట్లాది భారతీయులకు స్ఫూర్తిదాయకుడు ఛత్రపతి శివాజీ.....



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండలంలోని సిపూర్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి సందర్భంగా బుధవారం రోజు గ్రామంలో బైకులతో ర్యాలీ నిర్వహించి ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి కాయ కర్పూర హారతులతో పూజలు నిర్వహించి నివాళులర్పించడం జరిగింది. చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా గ్రామ యువకులు, పెద్దలు మాట్లాడుతూ కోట్లాది భారతీయులకు స్ఫూర్తిదాయకుడు, మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన మరాఠా యోధుడు, భరతమాత ముద్దుబిడ్డ, ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆ పోరాట వీరుడికి 395 వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. తన సామ్రాజ్యంలో అన్ని మతాలను సమానంగా చూపి ఆనాడే అనేక గుళ్ళతో పాటు మసీదులను నిర్మించిన సమానత్వావాది శివాజీ మహారాజ్ అని తెలిపారు. అలాగే శివాజీ తన సైన్యానికి మరో ఇద్దరి ముస్లింలను సర్వ సైన్య అధ్యక్షులుగా నియమించి పాలన సాగించాడు అని అన్నారు. అయితే మహనత ఘనుడైన శివాజీని బిసి సూద్ర కులస్తుడని ఆనాడే ఆయన పట్టాభిషేకాన్ని నిరాకరించి. ఓ పండితుడు కాళీ బొటన వేలితో ఆయన నుదుట తిలకం దిద్ది అవమానపరిచాడు, ఎన్ని విజయాలను సొంతం చేసుకున్న శివాజీ వివక్షను మాత్రం జయించ లేకపోయాడు అని తెలియజేశారు. నేటికీ ఈ ఆధునిక కాలంలో వివక్ష వివిధ రూపాలలో అనేక మందిని వెంటాడుతుంది అని తెలిపారు. ఆయన నిబద్ధత ధైర్యం మానవత్వం అనే సిద్ధాంతాలతో సాగిన చత్రపతి శివాజీ ఆశయస్ఫూర్తితో సమాజాభివృద్ధిలో పాలుపంచుకుందామని తెలియజేశారు. సాయంత్రం డీజేతో ఊరేగింపు కొనసాగిస్తూ ఆ మహనీయుని గురించి ముఖ్యమైన సందేశాలిస్తూ ఆటలతో పాటలతో తిలకించడం జరిగింది ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ మహారాజ్ గ్రామ యువ నాయకులు, మరియు గ్రామ ప్రజలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 8న లోకదాలత్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీ.పాపిరెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్ :** జాతీయ లోక్ అదాలత్ పిలుపుమేరకు మార్చి 8న జిల్లా లోని అన్ని కోర్టు ప్రాంగణంలో లోక్ అదాలత్ నిర్వహించనున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి పాపిరెడ్డి తెలిపారు. బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా జడ్జి పాపిరెడ్డి మాట్లాడుతూ లోక్ అదాలత్ నిర్వహించే కార్యక్రమాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలన్నారు. క్రిమినల్ కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, ప్రీ లిటిగేషన్, ఇన్సూరెన్స్, ఎలక్ట్రిసిటీ,భూత గాద,ట్రాఫిక్ చాలన్లు, డ్రంక్ అండ్ డ్రైవ్, బ్యాంకు సంబంధిత,ఈ పెట్టి, సివిల్,ఎక్సైజ్,చిట్ఫండ్ వంటి రాజీ పడదగ్గ కేసులన్నీ పరిష్కరించుకునే వీలుంటుందన్నారు. 2029 రాజీ పడదగ్గ కేసులకు నోటీసులు అందజేశామని, సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చామని, 8 ప్రత్యేక బెంచీలలో కేసులను పరిష్కరించుకునే వీలు ఉంటుందన్నారు. గ తేడాది అత్యధిక కేసులు పరిష్కరించగలిగామని, ఈ ఏడాది అదే స్ఫూర్తితో ఎక్కువ మొత్తంలో కేసులు పరిష్కరించుకునేందుకు పోలీసు, ఇన్సూరెన్స్, సంబంధిత అధికారులు, న్యాయవాదులు కృషి చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డి.ఇందిర పాల్గొన్నారు.

## ప్రభుత్వం చెప్పిన హామీలు ప్రతి ఒక్కటి నెరవేరుస్తాం



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన మాటలు హామీలు ప్రతి ఒక్కటి నెరవేరుస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. మండల పరిధిలోని చిన్న రాజమూర్ గ్రామంలో బుధవారం నాడు చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ సందర్భంగా. ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. పాల్గొని ఆవిష్కరించారు. చత్రపతి శివాజీ జయంతి 395 సందర్భంగా చత్రపతి శివాజీకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి హిందూ సామ్రాజ్య స్థాపనకు చేసిన సేవలు కొనియాడారు. రాబోయే రోజులు ఏలాంటి.ఇబ్బంది . లేకుండా అన్ని చూసుకుంటానని ప్రతి రైతు సోదరులకు తెలియజేస్తున్నారని. వారు తెలిపారు.అనంతరం ముందుగా ఎమ్మెల్యే గారికి డప్పుల తాళ్లతో బాణ సంచాలతో స్వాగతం పలికారు. అదేవిధంగా గ్రామంలోని. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి. ఐమాక్స్ లైట్స్.ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు తాసిల్దార్ కృష్ణయ్య మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోన రాజశేఖర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎర్రగొల ప్రేమ్ కుమార్ యాదవ్ .కాంగ్రెస్ పార్టీ నాకులు. భరత్ కుమార్. గోవర్ధన్. గోపాల్ .గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో జెకే ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోస్గి మల్లేష్ వివాహా వేడుకల్లో వధువరులను ఆశీర్వదించిన, బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశము వేడుకల్లో పాల్గొన్న యువనేత అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాఘవపూర్ గ్రామంలో పిట్టల వెంకటయ్య నూతన గృహప్రవేశము కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి,నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## జడ్చర్ల తహసిల్దార్ కు సన్మానం



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల నూతన తహసిల్దార్ గా నర్సింగ్ రావు, నాయబ్ తాసిల్దార్ గా కిషోర్ బాధ్యతలు తీసుకున్నారు. ఈ మేరకు స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో జడ్చర్ల రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు పాలాది రమేష్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంగలి నాగరాజు, రామకృష్ణ వారిని శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్ ముత్యాల ప్రకాశ్ మృతి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ డీసీసీ అధ్యక్షుడు ముత్యాల ప్రకాశ్ (77) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఉమ్మడి జిల్లాలోనే సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా గుర్తింపు పొందిన ఆయన పలు పదవులను ఆదిరోహించారు. తెలంగాణ తొలిదశ ఉద్యమంలో ముత్యాల ప్రకాశ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలంగా చురుగ్గా పనిచేశారు. 1981లో మున్సిపల్ కౌన్సిలర్ గా గెలుపొందారు. మహబూబ్ నగర్ సూపర్ బజార్ చైర్మన్, రీజినల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్, జెడ్ఆర్ యుసీసీ సభ్యుడిగా పనిచేశారు. 1999-2004 వరకు మున్సిపల్ చైర్మన్ గా, 2005 నుంచి 2012 వరకు డీసీసీ అధ్యక్షుడిగా కొనసాగారు. 2012లో ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. ముత్యాల ప్రకాశ్ మృతిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి వర్యులు డాక్టర్ సి.లక్ష్మారెడ్డి



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో ని యం.వి.యస్ ఫంక్షన్ హాల్లో వేముల బి.ఆర్.యస్ యువ నాయకుడు వేంకటస్వామి సోదరుడికి వివాహానికి హాజరై వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి వర్యులు డాక్టర్ సి.లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్, జడ్పీటీసీ శశిరేఖా బాలు, బి.ఆర్.యస్ జిల్లా నాయకులు సుధా బాల్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా,మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,యూత్ వింగ్ అధ్యక్షులు బంగారు,మాజీ సర్పంచ్ మంజుల భాస్కర్ నాయక్,మండలనాయకులు జగన్ గౌడ్,విజయ్ నాయక్,ఆంజనేయులు రవి,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడితో శ్రీశైలం బయలుదేరిన స్వాములు శివనామస్మరణలతో మార్మోగిన బిజ్వారం



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామం నుంచి శ్రీశైలం మల్లన్న ను దర్శించుకునేందుకు బుధవారం కాలినడకతో శివ స్వాములు బయలుదేరారు. ఉదయం తెల్లవారుజామున శివుడికి అభిషేకాలు నిర్వహించి, అనంతరం జ్యోతిర్ముడి వేసుకొని, బిజ్వారం గ్రామం నుంచి 50 మంది శివ స్వాములు శ్రీశైలంకి బయలుదేరారు. శివ స్వాములు ఇరుముడి కట్టి, 41 రోజులు పాటు కఠిన నియమాలతో మాల ధారణ చేసి ఇరుముడులు కట్టుకొని శ్రీశైలంలో సమర్పించడంతో స్వాముల జన్మకు సార్థకత ఏర్పడుతుందని శివస్వములు తెలిపారు. శివ స్వాములు ఇరుముడులతో శివాలయం చుట్టూ ప్రదక్షణాలు చేశారు. భక్తులు గ్రామంలో ఊరేగింపు నిర్వహించి శివ స్వాములకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, చిన్నపిల్లలు, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత చేకూరుతుంది

**- హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షుడు బోధ మయానందాజీ మహారాజ్**





**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ మండలం సంకాపురం గ్రామంలో రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన రామకృష్ణ ధ్యాన మందిర ప్రారంభోత్సవానికి విచ్చేసిన హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షుడు బోధ మయానందాజీ మహారాజ్ కు గ్రామస్తులు మేళతాళాలు, మంగళ హారతులతో గ్రామంలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ధ్యాన మందిరాన్ని హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షుడు బోధ మయానందాజీ మహారాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రజలు, ఆధ్యాత్మికవేత్తలను ఉద్దేశించి మాట్లాడుతూ మనిషి దైనందిన జీవితంలో ఆధ్యాత్మికత చాలా అవసరం అన్నారు. చిన్నారులు చిన్ననాటి నుంచి ఆధ్యాత్మికత కలిగి ఉండాలన్నారు. తద్వారా సమాజం భక్తి మార్గం వైపు నడుస్తుందని అభిప్రాయపడ్డారు. రోజు ఒక గంట పాటు ధ్యానం చేయాలని సూచించారు. అహింసా మార్గాన్ని విడనాడి భక్తి మార్గంలో నడవాలన్నారు. రాజకీయ పార్టీలు, కుల మతాలకు అతీతంగా రామకృష్ణ మఠం పనిచేస్తూ దైవ చింతన మార్గాన్ని ఉపదేశిస్తుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ భావ ప్రచార పరిషత్ కన్వీనర్ సుబ్రహ్మణ్యం శర్మ ,మాజీ కన్వీనర్ సూర్య ప్రకాష్, జాయింట్ కన్వీనర్ ఉమాదేవి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రాముడు, రాజీవ్ జాగిర్దార్,రామకృష్ణ సేవా సమితి సభ్యులు వెంకట్రాములు, కృష్ణ ,సత్యనారాయణ, ఈశ్వర్, దామోదర్ ,ఈశ్వరన్న,గోపాల్, ఆంజనేయులు గ్రామస్తులు సూర్యనారాయణ, దేవరగోపాల్, చైర్మన్ రాముడు, వీరభద్రుడు,తిమ్మప్ప ,బజారి,గోపాల్ ,ఈశ్వరన్న గౌడ్,ఉరుకుందు, దాసు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఎస్ రైతులకు నీళ్లు ఇవ్వడంలో విఫలం అయిన ప్రభుత్వంకు బుద్ధి చెబుదాం.

**- బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి**



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా లో ఆర్డీఎస్ రైతులకు సకాలంలో నీళ్లు అందక ఇబ్బంది పడుతున్న ఈ ప్రభుత్వం పట్టించుకోనందున బుధువారం సిందనూరు డి12 దగ్గర బీజేపీ జిల్లా అధ్యక్షులు మరియు వారి బృందం చేరుకుని అక్కడికి వెళ్లి ఆందోళన చేసి అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డీఎస్ కు నీళ్లు ఇవ్వడం లో పూర్తిగా విఫలం ఐనది అని గతం లో ఏప్రిల్ వరకు నీళ్లు వచ్చేవి అని కాని ఇపుడు చుస్తే తుమిళ్ళ లిఫ్ట్ డి 23 దెగ్గర ఇప్పటికే 3 పర్యయాలు బంద్ ఐనవి ఇప్పుడు డి12 దెగ్గర గత 10 రోజుల నుండి నీళ్లు రావడం లేదు రైతులు వరి, మొక్కజొన్న, మెరుప పంటలు వేశారు మరో 3 రోజులు నీళ్లు రాకుంటే పూర్తిగా ఎండిపోతాయి అని వేంటనే నీళ్లు విడిపించాలి అని అన్నారు పైన ఉన్న కర్ణాటక, కింద ఉన్న ఆంధ్రప్రదేశ్ కు మాత్రం నీళ్లు వస్తున్నాయి కాని మధ్యలో ఉన్న తెలంగాణా రైతులుకు మాత్రం నీళ్లు రావడం లేదు అన్నారు. ఈ సమస్య పూర్తిగా పరిష్కారం కావాలంటే చిన్నోన్నిపల్లి రిజర్వాయిర్ లింక్ ద్వారా డి12 సింధనూర్ దెగ్గర కలపాలి, మరియు మల్లమ్మకుంట రిజర్వాయిర్ వెంటనే పూర్తిచేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ అలంపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి రాజ గోపాల్, మండలం పట్టణం అధ్యక్షులు గోపాలకృష్ణ ,భగత్ రెడ్డి , నర్సిములు ,లక్ష్మణ్ గౌడ్ అశోక్ , బూత్ అధ్యక్షులు గోపాల్, రాజశేఖర్ రైతులు పాలుగోన్నారు.

## కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా వామపక్షాల రాస్తారోకో



**అమరచింత, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎం. ఎల్) మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో బుధవారం అమరచింత మండల కేంద్రంలో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి 11 గంటల దాకా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కు వ్యతిరేకంగా నిరసిస్తూ పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బి వెంకటేష్ అధ్యక్షతన జరిగిన రాస్తారోకోలో సిపిఎం మండల కార్యదర్శి జిఎస్ గోపి, సిపిఐ పట్టణ కార్యదర్శి భాస్కర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ప్రసాద్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేవలం కార్పొరేట్ దారులకు, పెట్టుబడుదారులకు అనుకూలంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ యని విమర్శించారు. కార్మికులకు, రైతు వ్యవసాయ కార్మికులకు ఏమాత్రం ఈ కేంద్ర బడ్జెట్ ఏమాత్రం ఉపయోగపడడం లేదని వారు ఆందోళన చెందారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్లకు, బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ పథకానికి కోతలు విధిస్తూ తక్కువ బడ్జెట్ను అమలు చేయడం సరి అయింది కాదని వారు ఆరోపించారు. భారతీయ బీమా రంగం 100% ఎస్బిఐ ప్రకటించి విదేశీ కార్పొరేట్ చేతుల్లోకి పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైందని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం విదేశీ భక్తిని చాటుతూ దేశభక్తికి తూట్లు పొడుస్తున్నారని వారు ఆరోపించారు. సామాన్య ప్రధానికానిపై మోయలేని భారాన్ని మోపుతూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఉద్యమించాలని వామపక్ష నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు ఆర్ .ఎన్. రమేష్, అజయ్, రాఘవేంద్ర, శ్రీనివాసులు, శ్యాంసుందర్, కుతూబ్, ఇజ్రాయిల్, సామెల్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులు నష్టనివారణ కోసం భీమా ఖచ్చితంగా కలిగివుండాలి.

**- అగ్నిప్రమాద బాధితున్ని ఫోన్ ద్వారా పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**- ప్రమాద స్థలిని సందర్శించిన మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్**



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం 23వ వార్డుకు చెందిన కార్పెంటర్ జీవన్ గోధాం(బాలాజీ నగర్) లో అగ్నిప్రమాదానికి గురైంది విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఫోన్ ద్వారా పరామర్శించి మనోధైర్యం కలిపించారు.నష్టం లక్షలలో జరగడం దురదృష్టకరం అని ధైర్యంగా ఉండాలి అండగా ఉంటామని ధైర్యం కల్పించారు అనంతరం ప్రమాద స్థలాన్ని మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ సందర్శించి పరిశీలించారు లక్షలల్లో నష్టం జరిగిందని బాధితుడు జీవన్ ని కష్టాల్లో ఉన్నారని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చి పంచనామా చేయించారు. పరామర్శించిన వారిలో నందిమల్ల.అశోక్, ఉంగ్లమ్. తిరుమల్, జోహేబ్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన ఎండలు



**మల్దకల్ మేజర్ న్యూస్:** ఎండాకాలం ప్రారంభం కావడంతో అటు ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రతి సంవత్సరం శివరాత్రి తరువాత ప్రారంభం కావాల్సిన ఎండలు ఈసారి అంతకన్నా ముందే ఎండలు ప్రారంభం కావడంతో ఉక్క పోత కూడా ఎక్కువగా ఉన్నదని ప్రజలు వ్యాపారాలు అంటున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఆయా గ్రామాలలో ఎండలు ప్రారంభం కావడంతో మధ్యాహ్న సమయంలో ప్రజలు రోడ్ల పైకి ఎవరు రావడం లేదు. ఏవైనా అవసరం ఉంటేనే ప్రజలు బయటకు వస్తున్నారు. ఇప్పుడే ఈ విధంగా ఉంటే ఇంకా మూడు నెలల ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే భయం వస్తుందని ప్రజలు అంటున్నారు. ఎండాకాలంలో మంచినీటి సమస్య లేకుండా ఉండేందుకు అధికారులు, ప్రతినిధులు శ్రద్ధ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ఎండాకాలంలో విద్యుత్ కోతలు లేకుండా ఉండేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బిజ్వారంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి



మల్దకల్ మేజర్ న్యూస్: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో బుధవారం శివుడు విగ్రహం దగ్గర చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్దకల్ మండలం మాజీ ఎంపీపీ వై రాజారెడ్డి హాజరై, చత్రపతి శివాజీ చిత్రపటానికి ఆయన చేతుల మీదుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెరిల్లా సైన్యంతో శత్రువుల ఊహలలో అందని విధంగా యుద్ధ నైపుణ్యానులను ప్రదర్శించి, మొగల్ పాలకులను ఓడించి, ప్రత్యుర్థులే శివాజీ మహారాజును చత్రపతి గా కీర్తించేలా మరాఠ్వాడా సామ్రాజ్యాన్ని విస్తరించి, నమ్ముకున్న వారికి వెన్నుగా నిలిచిన గొప్ప చక్రవర్తి శివాజీ మహారాజ్ అని అన్నారు. అనంతరం హిందూ సామ్రాజ్యం ఏర్పాటు కోసం ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాయినాథ్ రెడ్డి, వెంకటన్న, బుజ్జి, హరిన్, కే పరుష, అశోక్ ,శివ స్వాములు, చత్రపతి శివాజీ యూత్ తదితరులు పాల్గొన్నారు.

# మరాఠ యోధుడు ఛత్రపతి శివాజి మహరాజ్ జయంతి ఉత్సవాలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కానుకుర్తి గ్రామంలో 395వ జయంతి సందర్భంగా ఛత్రపతి శివాజి మహారాజ్ జయంతిని పురస్కరించుకుని శ్రీ శ్రీ శ్రీ ఆదిత్యా పరాశ్రీ స్వామి మాట్లాడుతూ భారత్ మాతాకి జై ,జై భవాని వీర శివాజీ ,హర హర మహాదేవ శంభో శంకర అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాకు సంవత్సరాలు తపస్సు చేసినంత ఆనందంగా ఉందన్నారు.వాస్తవానికి మేము తపస్సులు చేయడం లో ,ధ్యానం చేయడం లో,పూజలు చేయడం లో యోగం చేయడం లో పెద్ద ఆశ్చర్యం ఏమి లేదు.కానీ ఛత్రపతి శివాజి మహారాజ్ యొక్క విగ్రహాలను ఊరూరా ఏర్పాటు చేయడం వలన మనకు ఎంతో గౌరవం ,మాన్యత అన్నారు.ఛత్రపతి శివాజి మహారాజ్ అంటే వంద సామ్రాజ్యాల కన్నా మించిన యోధుడు,వీరుడు అని అన్నారు.హిందూ బంధువులందరికీ ఛత్రపతి శివాజి మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

# యువతకు స్ఫూర్తి చత్రపతి శివాజీ



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** దేశభక్తి, దైవభక్తి తో పాటు మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చత్రపతి శివాజీ ఆశయాలకై పని చేస్తూ ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు.ఉగ్గుపాలతో పాటు వీరత్వాన్ని పుణికిపుచ్చుకున్న మహనీయుడు చత్రపతి శివాజీ అని అలాంటి వీరుని స్ఫూర్తిగా యువత స్వీకరించాలని వక్తలు కోరారు.మండల కేంద్రంలో సాయంత్రం హిందూ యువత చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కాషాయపు జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు.మండలంలోని లాల్ కోట, నెల్లికొండి, గూడూరు తదితర గ్రామాలలో చత్రపతి శివాజీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పదు



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు బదిలీలు తప్పవని మండల తహసిల్దార్ కే ఎల్లన్న ఎంపీడీవో సుధాకర్ రెడ్డి అన్నారు బుధవారము మండల కేంద్రంలో చిన్నచింతకుంట మండల గిర్ధవర్ గా విధుల నిర్వహిస్తున్న శశికిరణ్ బదిలీపై అడ్డాకుల మండలం తహసిల్దార్ కార్యాలయంలో మండల గిర్ధవర్ గా బదిలీపై వెళ్లడం జరిగింది శశికిరణ్ స్థానంలో దేవరకద్ర తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధుల నిర్వహిస్తున్న తిరుపతయ్య చిన్న చింతకుంట తహసిల్దార్ కార్యాలయానికి బదిలీపై రావడం జరిగింది తహసిల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో వీరికి ఘనంగా పూలమాల శాలువాతో తహసిల్దార్ కే ఎల్లన్న ఎంపీడీవో సుధాకర్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ క్రాంతి గౌడ్ గిర్ధవార్ అమీద్ సిబ్బంది ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగికి బదిలీలు తప్పవని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ బాలయ్య, సర్వేయర్ నరేందర్ రికార్డ్ అసిస్టెంట్లు నరసయ్య దేశన్న రాములు గంగాధర్ ధరణి ఆపరేటర్ ప్రశాంత్ గౌడ్ కంప్యూటర్ ఆపరేటర్ రాంబాబు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసులు సేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలి.



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పోలీసులు విధి నిర్వహణతో పాటు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను కూడా అలవర్చుకోవాలని టిజిఎస్పీ పదవ బెటాలియన్ (బీచుపల్లి) కమాండెంట్ ఎన్.వి సాంబయ్య అన్నారు. పదవ బెటాలియన్ లో శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరిన పోలీసు యువకులు బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమానికి కమాండెంట్ సాంబయ్య తో పాటు అదనపు కమాండెంట్ జయరాజ్, అసిస్టెంట్ కమాండెంట్ పాణి, శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను భగవంతుడిలా చూసుకోవాలని హిత బోధ చేశారు. పోలీసు ఉద్యోగం సాధించి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు పూనుకున్న నూతన పోలీసు సిబ్బందికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆర్పి సింగ్, ఆర్ఎస్ఐ లు శ్రీకాంత్, బొజ్యా నాయక్, ఏ ఆర్ఎస్ ఐ లు జనార్ధన చారి, భీమయ్య, అశోక్, రవీంద్ర నాయక్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నీలకంఠుడి ఆశీర్వాదంతో నియోజకవర్గం సస్యశ్యామలంగా ఉండాలి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఆ..ఆదిదేవుడు, నీలకంటేశ్వరుని ఆశీర్వాదంతో నియోజకవర్గ ప్రజలందరూ పాడిపంటలతో సస్యశ్యామలంగా, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కోరుకున్నారు బుధవారం వనపర్తి పట్టణంలోని చింతల హనుమాన్ శివాలయంలో నిర్వహించిన శివ స్వాముల ఇరుముడి మహెూత్సవ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాలాధారణ వ్రత దీక్ష కార్యక్రమం మనుషులలోని దుర్గుణాలను దూరం చేసి దైవచింతనను పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన ఇరుముడి మహెూత్సవ కార్యక్రమం నిర్వాహకులకు 50 వేల రూపాయలను విరాళం గా అందజేశారు. కార్యక్రమంలో మాలాధారణ గురుస్వాములు, శివ స్వాములు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్ వెంకటేష్, చీర్ల సత్యం సాగర్ ఎల్ఐసి కృష్ణయ్య, బి కృష్ణ, నక్క రాములు, మధు గౌడ్ యాదగిరి వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ శ్రీరంగాపురం శ్రీహరి టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ మెకానిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అయూబ్ ఖాన్ యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్,ఎస్.కె ఆరిఫ్,ఇర్ఫాన్, అస్లాం, వసీం,కందికోట శ్రీను, బషీర్,శ్రీకాంత్,హమీద్,గంధం సంగాకర గజ్జల విజయ్ శివ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆది బసవేశ్వర స్వామి సేవా సమితికి టీ - షర్ట్స్ ప్రధానం చేసిన శ్రీహరి రాజు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** బుధవారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ ఆది బసవేశ్వర స్వామి దేవస్థానం దగ్గర శివ దీక్ష స్వాములు ఇరుముడి కార్యక్రమం సందర్భంగా ఏర్పాటుచేసిన పడిపూజ కార్యక్రమానికి సేవ చేస్తున్న ఆది బసవేశ్వర స్వామి సేవా సమితి సభ్యులకు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు శ్రీహరి రాజు టీ షర్ట్స్ తన సొంత ఖర్చులతో ఇప్పిస్తాను అనిచెప్పడం జరిగింది. అట్టి టీషర్టులను బుధవారం రోజు ఆది బసవేశ్వర స్వామి గుడి దగ్గర శ్రీహరి రాజు మరియు జే ఆశన్న ఆది బసవేశ్వర స్వామి సేవా సమితి సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు , మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న ,కాంగ్రెస్ నాయకులు బోయ రాఘవేంద్ర ,శివ స్వాములు సురేష్,ఆది బసవేశ్వరా స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు ఆది బసవేశ్వరా సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సుగూర్ జిల్లా ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ డ్రైవ్ చేపట్టిన పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు.



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు జ్ఞానేశ్వర్ రెడ్డి, ఎండి జాకీర్ హుస్సేన్ జిల్లా ఉన్నత పాఠశాల సుగుర్ కు వెళ్లడం జరిగింది. ఆ పాఠశాలలో నీ విద్యార్థిని, విద్యార్థులకు మా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ పొందవలసిందిగా పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు ఇవ్వడం జరిగింది. అక్కడి పాఠశాల విద్యార్థులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు జ్ఞానేశ్వర్ రెడ్డి,ఎండి జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చేయడానికి మా కళాశాల అన్ని వసతులతో కూడుకొని ఉన్నదని, పై చదువులు చదువుకోడానికి ఎంపీసీ బైపీసీ సీఈసీ హెచ్ఈసి, నాలుగు గ్రూపులు ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం లో కలవని వీటిని ఉపయోగించుకుని మా కళాశాలలో అడ్మిషన్ పొందవలసిందిగా విద్యార్థులు తెలిపారు. మా కళాశాలలో చదివి విద్యార్థులకు ఎలాంటి అడ్మిషన్లు ఉండదని, ఫ్రీ పుస్తకాలు ఫ్రీ ఎడ్యుకేషన్ ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నత పాఠశాల సూగూరు ఉపాధ్యాయులు, ప్రభుత్వ జూనియర్ కళాశా ల పి జ్ఞానేశ్వర్ రెడ్డి జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

# కబడ్డి పోటీలు





**కొసిగి మేజర్ న్యూస్:** కొసీగి మండలం లోని బొల్వోనిపల్లి గ్రామంలో శివాజి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల కబడ్డి పోటీలు నిర్వహించారు మొదటి బహుమతి 10,000/- రెండవ బహుమతి 5000/- మూడవ బహుమతి 3000/- రూపాయలు ప్రకటించారు కబడ్డి పోటీల్లో జాజీరావు పల్లి హస్నాబాద్, బొల్వంపల్లి, నుండి రెండు టీ ము లు , చె ల్లా వ్రూ ర్ , రాకంచెర్ల, సురాయపల్లి కొసిగి నుండి రెండు టీములు గ్రామాల నుండి టీములు పాల్గొనగా బుధవారం నాడు అంకన్ పల్లి గ్రామానికి చెందిన యువత మొదటి బహుమతి కైవసం చేసుకోగ కోసిగి పట్టణానికి చెందిన డిస్నం రెండవ బహుమతి మూడవ బహుమతి జజీరావు పల్లి టీంలు కైవసం చేసుకున్నారు జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ వార్ల విజయకుమార్ గారు మరియు కొసిగి కాంగ్రెస్ నాయకులు నాగులపల్లి నరేందర్ గారు విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహేశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోపాల్, నరేష్, భిక్షపతి, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

## అడ్డాకులలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



**అడ్డాకుల మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండలంలో బుధవారం మరాఠా యోధుడు చత్రపతి శివాజీ జయంతి వేడుకలను యువకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి లో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని రాచాలలో బురుజుకోట దగ్గర గ్రామ యువత ఆధ్వర్యంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ శివాజీ జీవితం ఆదర్శప్రాయం అని హిందూ జాతిని చైతన్యపరిచిన గొప్ప పోరాట యోధుడని యువకులు కొనియాడారు. త్వరలోనే బురుజు కోట దగ్గర శివాజీ విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని యువకులు పేర్కొన్నారు కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, చక్రధర్, రాము, సూరి, అంజి తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్,ఎంపిడిఓ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండలం కేంద్రంలోని తహసిల్దార్,ఎంపీడీవో కార్యాలయాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు,తహసిల్దార్ కార్యాలయంలో ధరణి రిజిస్ట్రేషన్ లను,ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను,ప్రజావాణి దరఖాస్తుల పరిశీలన,ఇప్పటి వరకు ఎన్ని ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించారని తహసీల్దార్ శ్రీనివాస్ ను అడిగి తెలుసుకున్నారు,ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచనలు చేశారు.సమగ్ర కుటుంబ సర్వేలో ఎవరైతే తమ వివరాలు నమోదు చేసుకొనని వారికోసం,ఈనెల28వ,తేది వరకు ప్రభుత్వం అవకాశం కల్పించి,ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రంను పరిశీలించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక జాబితాను క్షేత్రస్థాయిలో ఎలా పరిశీలిస్తున్నారు అని అడిగారు,మండల పరిధిలోని వివిధ గ్రామాలలోఎవరైతే సమగ్ర కుటుంబ సర్వేలో తమ వివరాలు ఇవ్వని వారికి సమాచారం ఇచ్చి,ఈఅవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్,తహసిల్దార్ కార్యాలయం అధికారులు,సిబ్బంది,ఎంపీడీవో కార్యాలయం అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఆర్ కళాశాలలో శివాజీ జయంతి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** స్థానిక డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 ఆధ్వర్యంలో శివాజీ జయంతి సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మరాఠా యోధుడు, మరాఠా జాతి నిర్మాత, చెల్లాచెదురుగా ఉన్న మరాఠా ప్రజలను సమైక్యం చేసి, మొఘలులను ఎదిరించి ఒక గొప్ప సామ్రాజ్యాన్ని స్థాపించిన చక్రవర్తి శివాజీ మహరాజ్ జయంతిని పురస్కరించుకుని ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. సదాశివయ్య పేర్కొన్నారు. అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది సహాయ సహకారాలతో 50 గులాబీ మొక్కలను నాటినట్లు తెలిపారు. ఈ కళాశాలలో ప్రతి సందర్భాల్లోనూ మొక్కలు నాటడం ఆనవాయితీ అని అందువల్లనే గార్డెన్ అభివృద్ధి జరువుతుందని సదాశివయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. రాఘవేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసింహులు, బోధనేతర సిబ్బంది సుధీర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, 60 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి.



**కోయిలకొండ మేజర్ న్యూస్ :** ఈనెల 21న నారాయణపేట లో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్ తెలియజేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయం ఆలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కోయిలకొండ మండలం నుంచి పదివేల మంది కార్యకర్తలు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయల ని వారు కోరారు. మండల అభివృద్ధి కొరకు వినతి పత్రం ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, యాదవ్ కుమార్ ,రాజు నాయక్ , శేఖర్ , రవి నాయక్ , రామస్వామి ,నారాయణ,వెంకటయ్య ,లక్ష్మణ్ నాయక్, రాజు నాయక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మాజీ ఏఎంసీ డైరెక్టర్ అల్లే తిరుపతయ్య కుమారుడు గాయపడి భుజం చికిత్స పొందిన అల్లే సాయి కుమార్ ని,పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.మాజీ ఎంపీటీసీలు,యువ నాయకులు ఉన్నారు.

## సందీప్ అని ఆవాస విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లు పంపిణీ



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని సాందీపని ఆవాస విద్యార్థులకు ప్రముఖ న్యాయవాది జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు అశోక్ గౌడ్, సీనియర్ న్యాయవాది సి రాజేందర్ కుమార్ లు బుధవారం పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జీవపరిణామ క్రమం పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేశామని, భవిష్యత్తులోనూ విద్యార్థులకు సహకారం అందించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. శ్రద్ధగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఘనంగా చత్రపతి శివాజీజయంతి

### - నివాళులర్పించి రక్తదానం చేసిన ఎమ్మెల్యే





**జడ్చర్ల మేజర్ న్యూస్ :** బాదేపల్లి అభయసేన ఆధ్వర్యంలో మరాఠయోధుడు చత్రపతి శివాజీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బజార్ హనుమాన్ దేవాలయం వద్ద గల చత్రపతి శివాజీ విగ్రహానికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అక్కడే రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, రంగనాయకుల ఆలయ అభివృద్ధి కమిటీ కన్వీనర్ కాల్వరాంరెడ్డి, బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేంద్ర గౌడ్, కాంగ్రెస్ నాయకులు తుడి అనిల్ రెడ్డి, గంట వంశీధర్ రెడ్డి , వంశీ కృష్ణ చారి, పెద్ది బాలక్రిష్ణ , ఎర్ర ఆనంద్, హఫీజ్, విక్కీ,అభయసేన సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వందశాతం అండగా ఉంటుంది ..

### - భూములు కోల్పోయే రైతులకు తగిన పరిహారం అందిస్తాం..
### - భూసేకరణకు రైతులు సహకరించాలి...



**మక్తల్ మేజర్ న్యూస్ :** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపడుతున్న భూసేకరణ సర్వే కు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండల అధ్యక్షులు గణేష్ కుమార్, సీనియర్ నాయకులు చంద్రకాంత్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్, సూచించారు. ఎమ్మెల్యే నివాసంలో చేపట్టిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... నారాయణ పేట్ జిల్లా వాసుల దశాబ్దాల కళ అయిన 69 జీవోను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంబడే మక్తల్ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకంగా నామకరణం చేస్తూ.. ఈ పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని తెలిపారు. మక్తల్ ప్రాంతం నుంచే నీటిని ఎత్తిపోసి మక్తల్ పరిధిలోని జక్లేర్, గుడిగండ్ల, ఉట్కూరు మండలం తో పాటు నారాయణపేట, కొడంగల్ నియోజకవర్గాలకు ఈ పథకాన్ని రూపొందించారని అన్నారు. అయితే రాజకీయ విపక్షాలు దురుద్దేశంతో రైతులను రెచ్చగొట్టి భూసేకరణ అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని, వారి ఉచ్చులో రైతులు పడవద్దని సూచించారు. ప్రస్తుతం సర్వే జరుగుతుందని, ఈ సర్వే జరిగితేనే ఎవరి పొలాలు కోల్పోతాయో తెలుస్తుందని, ఈ సర్వే ని అడ్డుకోవద్దని సూచించారు. భూములు కొల్పోయే రైతులకు వంద శాతం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులకు నష్టపరిహారం అందించేందుకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గారు ప్రభుత్వంతో కొట్లాడి నిధులు మంజూరు చేయిస్తారని హామీ ఇచ్చారు. వేల ఎకరాలకు సాగునీరు అందించే మక్తల్ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పంచలింగాల నగేష్, గద్వాల రవికుమార్, బోయ నరసింహ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు విజేతలుగా నిలవాలి.

### - జిల్లా కబడి సంఘం అధ్యక్షుడు బి శాంతి కుమార్.



**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** నేటి నుండి 23వ తేదీ వరకు వికారాబాద్ జిల్లాలో జరిగే 34వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ బాల బాలికల చాంపియన్షిప్ పోటీలలో విజేతలుగా నిలవాలని మహబూబ్ నగర్ జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షుడు బి. శాంతి కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో జిల్లా కబడ్డీ సబ్ జూనియర్ బాల బాలికల జట్లకు ఎంపికైన క్రీడాకారులకు ఫోటో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్ నగర్ జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షులు బి. శాంతి కుమార్ హాజరై జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు తనలో ఉన్న క్రీడ నైపుణ్యలను ప్రదర్శించి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో విజయం సాధించి జిల్లాకు గుర్తింపు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా కబడ్డీ సంఘం ప్రధాన కార్యదర్శి ఈ.కురుమూర్తి గౌడ్, ఉపాధ్యాక్షుడు దామోదర్ రెడ్డి, సంఘం సభ్యులు పాపారాయుడు, గణేష్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కు ఎంపికైన బాలుర జట్టు: టి సురేష్, ఈ రాజేందర్, ఎం నాగరాజు, దేవ్ సింగ్, కృష్ణ, హర్షవర్ధన్, కిషోర్, ప్రణీత్, సురేష్, మణికొండ, జస్వంత్, నరేష్ గౌడ్. కోచ్ పాపారాయుడు, మేనేజర్ గణేష్ నాయుడు. జిల్లా కు ఎంపికైన బాలికల జట్టు: కే సోను, అన్నపూర్ణ, శ్వేత, అక్షిత, కావేరి, నిహారిక, రక్షిత, సంధ్య, అరుంధతి, చైత్ర, అలంకానంద, హరిత నాయుడు, కోచ్. జి.గణేష్ మేనేజర్. పాపారాయుడు.

## ఘనంగా మరాఠా యోధుని జయంతి వేడుకలు

### - బిజెపి జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాజేశ్వర్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రం లో నివాళులర్పించిన ఏబీవీపీ, బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని మిడ్జిల్ హనుమాన్ దేవాలయం నుండి మిడ్జిల్ మండల కేంద్రంలో వాడ్యాల్ ,బోయిన్పల్లి గ్రామంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు నరేష్ నాయక్,ఏబీవీపీ రాష్ట్ర నాయకులు శేఖర్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్న ఏబీవీపీ, బిజెపి నాయకులు, కాషాయ జెండా చేత బూని జయ జయ ద్వానాలతో మిడ్జిల్ వాడియల్ బోయిన్పల్లి పురవీధుల గుండా, తిరగడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి యువమోర్చా అధ్యక్షులు పిట్టల ఆంజనేయులు, కిసాన్ మోర్చా అధ్యక్షులు శేఖర్ రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఆంజనేయులు, బిజెపి నాయకులు వెంకట్ రెడ్డి,నారాయణ, పట్నం జంగయ్య, శివశంకర్, అనిల్, రాజేష్, వెంకటేష్, నవీన్ ,అరవింద్, లక్ష్మణ్ ,సురేష్, ప్రశాంత్, భరత్ ,పట్నం శివ, అరుణ్, సిద్దు, రాకేష్ , సందీప్,అరవింద్,తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మరికల్, ధన్వాడ, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757